
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 33.8 : కనిష్ఠం 22.4
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
సోమవారం 15 ఏప్రిల్ 2024






పట్టుబడిన నగదును చూపుతున్న పోలీసులు

ఘన్‌పూర్ చెక్‌పోస్టు వద్ద నగదు పట్టివేత

● రూ.85 వేలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

బోథ్, ఏప్రిల్ 14: మండలంలోని ఘన్‌పూర్ చెక్‌పోస్టు వద్ద ఆదివారం ఉదయం తనిఖీలు చేస్తుండగా మహారాష్ట్ర నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న రూ.85 వేలను పట్టుకోవడం జరిగిందని బోథ్ ఎస్సై బి.రాము తెలిపారు. ప్రత్యేక అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

● లక్ష్మీపూర్ చెక్‌పోస్ట్ వద్ద సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం



● బస్సులో తనిఖీలు చేస్తున్న ఎస్సీ పోలీసులు



పోలీసుల.. డేగకన్ను!

» జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ గట్టి నిఘా
» షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోలీసుల అలర్ట్
» ఎక్కడికక్కడ ముమ్మర తనిఖీలు
» రూ.50 వేలకు మించి డబ్బులు తీసుకెళ్తే.. తగిన ఆధారాలు చూపాల్సిందే..
» ఇప్పటి వరకు మొత్తం రూ.30 లక్షలకు పైగా నగదు సీజ్
» ప్రభుత్వ ఉద్యోగులు ప్రచారంలో పాల్గొన్నా.. మద్దతు పలికినా వేటు తప్పదు
» గతంలో పలు పార్టీలతో అంటకాగిన వారి కదలికలపై ఆరా
» సోషల్ మీడియాలో పోస్టింగ్‌లపై నజర్
» ఇప్పటికే ఉద్యోగులకు హెచ్చరికలను జారీ చేసిన జిల్లా కలెక్టర్

బజార్‌హత్నూర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచీ ఎన్నికల కమిషన్ సూచనలను జిల్లా ఉన్నతాధికారులు పక్కాగా అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా పార్టీలకు సంబంధించిన ప్రచార హోర్డింగ్‌లు, ఫ్లెక్సీల తొలగింపుతో పాటు పార్టీలకు చెందిన నేతల విగ్రహాలకు ముసుగులు, తొడుగుతూ ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. జిల్లాలోని నలుమూలలతో పాటు అంతర్గత రోడ్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసిన పోలీసు యంత్రాంగం.. ఎక్కడికక్కడ వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. అంతేకాకుండా రూ.50 వేలకు మించి డబ్బులు తీసుకెళ్తున్న వారిని గుర్తించి నగదును సీజ్ చేసి తగిన ఆధారాలు చూపించాలని పేర్కొంటున్నారు. ఆయా మండలాల్లో అక్రమ మద్యం నిలువ చేస్తున్నా.. లేదంటే బెల్ట్ దందాను కొనసాగిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతూ కేసులు నమోదు చేస్తున్నారు. ఎక్కడైన ప్రభుత్వ ఉద్యోగుల పనితీరుపై విమర్శలు వెలువడితే.. వారిపై వేటు వేసేందుకు సైతం ఈసీ నిఘా పెట్టిందనే వాదనలు అధికారవర్గాల నుంచి వినిపిస్తుంది. అయితే గతంలో పలు పార్టీలతో అంటకాగిన ప్రభుత్వ ఉద్యోగుల కదలికలపై ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా వారి ప్రవర్తనా తీరు, సోషల్ మీడియాలో వారి పోస్టింగ్‌లపై గట్టి నిఘా పెట్టినట్లు తెలుస్తుంది. ఎక్కడ నిబంధనలను అతిక్రమించిన వారిపై కూడా శాఖపరమైన చర్యలతో పాటు అవసరమైతే సస్పెన్షన్ వేటు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ రాజార్షిషా సైతం ఉద్యోగులకు పార్టీల ప్రచారాలకు, సోషల్‌మీడియాలో మద్దతుగా పోస్టింగ్‌లకు దూరంగా ఉండాలని సూచనలు సైతం జారీ చేశారు.

పక్కాగా ఎన్నికల నియమావళి

ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల నియమావళిని జిల్లా అధికారులు పక్కాగా అమలు చేస్తున్నారు. సాధారణ వ్యక్తుల నుంచి ఆయా పార్టీల నాయకులు సైతం రూ.50 వేలకు మించి వ్యాపార నిమిత్తం, ఆసుపత్రి అవసరాలు, శుభకార్యాల నిమిత్తం తీసుకెళ్లాల్సి వస్తే పత్రాలు చూపాలని పోలీసులు సూచనలు చేస్తున్నారు. బ్యాంక్ నుంచి విత్‌డ్రా చేసిన రశీదు, ఏటీఎం నుంచి డబ్బులు తీసినప్పుడు వెలువడే స్లిప్, అలాగే ఇతరుల నుంచి అప్పుగా తీసుకుంటే.. సంబంధించిన పత్రాన్ని అధికారులకు చూపించాల్సి ఉంటుంది. చెక్‌పోస్టుల వద్ద, ఇతర తనిఖీలలో ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తే పట్టుబడిన సొమ్మును రెవెన్యూ అధికారులతో కలిసి జిల్లా ఖజానా శాఖాధికారులకు అప్పగిస్తున్నారు. కాగా ఇచ్చోడ మండల కేంద్రంలోని ఆదిలాబాద్, నిర్మల్ బైపాస్ రోడ్డు వద్ద ఇటీవల రూ.రెండు లక్షల మూడు వేల ఐదు వందల వరకు పోలీసులు సీజ్ చేశారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా రూ.30లక్షలకు పైగా నగదును సీజ్ చేసినట్లు ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.



ఇచ్చోడలో పట్టుబడిన రూ.2,03,500 నగదు(ఫైల్)

ప్రచారంలో పాల్గొంటే వేటు తప్పదు

ప్రభుత్వ ఉద్యోగులు తమను ఎవరూ గమనించడం లేదనుకుని ఎవరి సభలోనైనా.. లేదా సమావేశంలోనైనా పాల్గొంటే వేటు పడినట్టే. దానికి సంబంధించి వీడియో లేదా ఫొటోలు ఎన్నికల అధికారులకు అందినా, సామాజిక మధ్యామాల్లో పోస్టు చేసిన జరగాల్సిన నష్టం జరుగుతుంది. నిరంతరం నిఘా ఉంటున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసే సభలు, సమావేశాలకు హాజరు కాకపోవడమే ఉత్తమమని ఉన్నతాధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలో విధులకు ఎగనామం పెడుతూ పలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం, సంఘాల పేర్లు చెబుతూ నాయకులతో గత కొన్ని సంవత్సరాలుగా క్రింది స్థాయి నుంచి పైస్థాయివరకు ఆయా విభాగాలలో పని చేసే ఉద్యోగులు అంటకాగి తిరుగుతున్న వారిని ఉన్నతాధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్ని విమర్శలు వచ్చినా.. ఆ ఉద్యోగులను కట్టడి చేయడంలో ఉన్నతాధికారులు విఫలమవుతునే వచ్చారనే అపవాదు ఉది. అయితే ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్న, ప్రచారంలో ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకరించినా.. అలాగే సోషల్ మీడియాలో ఆయా పార్టీలకు అనుకులంగా పోస్టింగ్‌లు చేసిన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఎన్నికల అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పలు పార్టీలతో అంటకాగిన ప్రభుత్వ ఉద్యోగుల కదలికలపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో మాదిరి తమను ఎవరూ ఏం చేయలేరనే భావనతో వ్యవహరిస్తున్న వారిపై ఎన్నికల వేళ కొరఢా ఝులిపించే అవకాశాలు లేకపోలేదు.

అధికారులకు తప్పని పని ఒత్తిడి

ఎన్నికలొస్తే రెవెన్యూ, పోలీసు అధికారులకు రెగ్యులర్ విధులకంటే కాస్తంత ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటూ విధులను చేయాల్సి వస్తుంది. ఎన్నికల కమిషన్ చేతిలోకి సర్వధికారాలు వెళ్లడంతో పక్క వ్యూహంతో ముందుకెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎక్కడ ఏ చిన్న పొరపాటు చోటుచేసుకున్నా.. వారి ఉద్యోగానికి వేటు పడే ప్రమాదం ఉంటుంది. ఇప్పటికే జిల్లాలోని నలుమూలల చెక్‌పోస్టుల ఏర్పాటుతో పాటు ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారులతో కలిసి ప్రతీరోజు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. రౌడీషీటర్ల కదలికలు, అలాగే గత కొంతకాలంగా వారి ప్రవర్తన తీరుపై ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా అక్రమ మద్యం నిల్వ ఉంచిన వారిని గుర్తించి వారి వద్ద ఉన్న మద్యాన్ని సీజ్ చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. అంతేకాకుండా ఇప్పటికే జిల్లాలోని పలు మండలాల్లో ఈ తరహా దాడులు చేయడంతో.. పలు చోట్ల బెల్ట్ దుకాణాల నిర్వాహకులు కొన్నిరోజులు దందాకు విరామం ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.



ఉట్నూర్‌లో మంత్రిని కలిసిన ఆదివాసీ నాయకులు

సీఎంతో ఆదివాసీ నాయకులను కల్పిస్తాం

ఉట్నూర్, ఏప్రిల్ 14: సీఎం రేవంత్‌రెడ్డిని ఆదివాసీ సంఘాల నాయకులతో కల్పిస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఆదివారం ఉట్నూర్ చేరుకున్న మంత్రి సీతక్కను పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క నివాసంలో ఆదివారం మంత్రిని కలిసిన ఆదివాసీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు సమస్యలు, నామినేట్ పదవులు గురించి వినతి పత్రం అందజేశారు. మంత్రి స్పందించి ఆరు తెగల సంఘ నాయకులకు హామీ ఇచ్చారు. ఇందులో పెద్దలు, అంద్ అధ్యక్షుడు ముక్కడే విష్ణు, పర్ధన్ డివిజన్ అధ్యక్షుడు గేడం నిరంజన్, నాయక్‌పోడ్ సంఘ నాయకుడు భీమన్న, సంఘ నాయకుడు కుడ్మేత తిరుపతి, కొలం సంఘ సల హదారులు భీంరావ్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి ముకుంద్రావ్, కోలాం సంఘ రాష్ట్ర నాయకుడు నగేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి జొన్నల కొనుగోలు ప్రారంభం

తాంసి, ఏప్రిల్ 14: మండల కేంద్రంలోని సహకార సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఈవో కేశవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నెల రోజుల పాటు కొనుగోళ్లు ఉంటాయని వివరించారు. ఎవరైనా జొన్న పంట చేతికి వచ్చినట్లయితే వెంటనే మార్కెట్ యార్డుకు తీసుకురావాలని కోరారు.

బోథ్: బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన రైతులకు సంబంధించిన జొన్నలను మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు చేపట్టనున్నట్లు బోథ్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గంగారెడ్డి, సొసైటీ సీఈవో గోలి స్వామి తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గాను రైతులు తరలిరావాలని ఆయన కోరారు.

బలహీన వర్గాల వారందరూ ఐక్యం కావాలి

● అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క ● ఘన నివాళ్లర్పించిన ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జుపటేల్, అనిల్‌జాదవ్ ● పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ గౌస్‌ఆలం, అధికారులు, ప్రజాప్రతినిధులు

ఉట్నూర్, ఏప్రిల్ 14: దేశంలోని బలహీన వర్గాల ప్రజలందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం ఉట్నూర్ మండలకేంద్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు హాజరై ముందుగా ఎమ్మెల్యే వెడ్మబొజ్జుతో కలిసి అంబేద్కర్ విగ్రహం వద్ద పూలు పెట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజలందరూ ఐక్యమత్యం అయినప్పుడే రాజ్యాధికారం వస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల బలహీన వర్గాల ప్రజలందరికీ రిజర్వేషన్లు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ఆయన చూపిన బాటలో పయనించి అభివృద్ధి చెందాలన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, డీసీసీబీ డైరెక్టర్ సామప్రభాకర్‌రెడ్డి, నేతరి రమేష్, లింగంపల్లి చంద్రయ్య, గడ్డం ప్రకాష్, జాదవ్ చంద్రకాంత్, రాథోడ్ గణేష్, బొంకంటి సుభాస్, బిరుదుల లాజర్, రాజేష్ నాయక్, బానోత్ రామారావు, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయంలో పరిపాలన అధికారి సున్నం రాంబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఈఈ రాథోడ్‌భీంరావు, బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, మేనేజర్ లింగు, సురేష్‌లతో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధన, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతీఒక్కరు కృషి చేయాలని, అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో దిశాదిశా నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి అన్నారు. ఆదివారం ఉట్నూర్ మండలంలోని లక్కారం, నవోదయనగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.లక్కారంలోని నవోదయనగర్‌లో దళితశక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో జరిగింది. ఉత్సవ ఊరేగింపును జెండా ఊపి ప్రారంభించారు.

● నివాళ్లర్పించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

ఆదిలాబాద్ అర్బన్: బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే అంబేద్కర్ చెప్పిన విధంగా విద్య చాలా అవసరమని కలెక్టర్ రాజార్షిషా అన్నారు. దళిత అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎస్పీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ శ్యామలదేవి, దళిత అభివృద్ధి అధికారి సునితతో పాటు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఆవరణలోని అంబేద్కర్ చిత్రపటంతో పాటు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించి బౌద్ధ వందన సమర్పించారు. బలహీన వర్గాలకు ఏ విధంగా పథకాలు అందించాలని అందులో తెలియజేశారన్నారు. రిజర్వేషన్లు, హక్కులు, చట్టాల గురించి క్షుష్టంగా ఉన్నాయన్నారు. అంబేద్కర్ చెప్పిన విధంగా బలహీన వర్గాలు విద్యాపరంగా మరింత రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత అబివృద్ధి అధికారిని సునిత, దళిత సంఘాల నాయకులు దుర్గంశేఖర్,రత్నజాడే ప్రజ్ఞకుమార్, రాంచందర్ మహాత్మే, రాజన్న, మహిళ నాయకురాలు శోభతాయి తుల్జాపూరే తదితరులున్నారు. అలాగే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు న్యాయాధికారి డాక్టర్ శివరాంప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేవ్‌పాండే, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాలనగేష్, భవన, గంగారాం, శ్రీరాం, మన్సిర్, తదితరులు పాల్గొన్నారు. అటు కోలాం ఆశ్రమ పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

నేరడిగొండ: మండల కేంద్రంతో పాటు బుగ్గారం(బి) గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బుగ్గారం(బి)తో ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ వడూర్‌లో కాంగ్రెస్ పార్టీ బోథ్ ఇన్‌చార్జీ ఆడే గజేందర్‌లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పునర్ అంకితం అవుదామన్నారు. ఇందులో ఎంపీపీ రాథోడ్‌సజన్, నాయకులు రవీందర్‌రెడ్డి, పీవీ రమణ, దేవేందర్‌రెడ్డి, అంతరావు, భీంరావ్,శంకర్, అశోక్, సంతోష్, కృష్ణ, రాందాస్, తదితరులున్నారు.



ఉట్నూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద పూలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జుపటేల్



ఆదిలాబాద్‌లో కొవ్వొత్తులు వెలిగిస్తున్న కలెక్టర్, ఎస్పీ



బుగ్గారం(బి)లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

ఉట్నూర్‌లో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ఉట్నూర్, ఏప్రిల్ 14: ఉట్నూర్ మండల కేంద్రంలోని అగ్నిమాపక కార్యాలయంలో ముంబాయి అమర వీరులకు నివాళులర్పిస్తూ ఉట్నూర్ అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక ఆవిష్కరించి 1944లో ముంబైలో జరిగిన అగ్ని ప్రమాద సంఘటనలో మంటలు ఆర్పుతూ అమరులైన సిబ్బందికి రెండునిమిషాలు నివాళులర్పించారు. వారం రోజుల పాటు అగ్ని ప్రమాదాలు జరుగకుండా ప్రజలను చైతన్యవంతులను చేయడానికి కార్యక్రమాలు చేపడతామని ఫైర్ ఆఫీసర్ జాడి రాజలింగు వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



ఉట్నూర్‌లో అమరులకు నివాళ్లర్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ



మౌనం పాటించి నివాళులర్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

● భైంసా ఫైర్ అఫీసర్ సింగన్న

భైంసా, ఏప్రిల్ 14: జాగరుకతతో వ్యవహరిస్తూ అప్రమత్తంగా ఉంటే అగ్నిప్రమాదాలను నివారించవచ్చునని భైంసా ఫైర్‌అఫీసర్ సింగన్న పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఫైర్‌స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. అగ్నిప్రమాదాలు సంభవించడానికి గల కారణాలను తెలియచేశారు. ప్రమాదాల నివారణకు పాటించాల్సిన ముందు జాగ్రత్త చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ముంబాయి షిప్‌యార్డులో మృతిచెందిన అగ్నిమాపక సిబ్బంది మృతి సంతాపసూచకంగా మౌనం పాటించి నివాలులరించారు. వారోత్సవాలలో బాగంగా తొలిరోజున సన్నాహక పరెడ్, అగ్నిమాపక వస్తువుల ప్రదర్శన, మంటలనార్పే ప్రదర్శనలు నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్‌కల్చరల్, ఏప్రిల్14: పట్టణంలోని గాజులపేట్, బంగల్‌పేట్ 11 కేవీ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆ శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గాజులపేట్, డాక్టర్స్‌లైన్, కొమ్ము నారాయణ మిల్, బైల్ బజార్, వ్యవసాయ మార్కెట్ ఏరియా, మోచిగల్లీ, బుధవార్‌పేట్, గాంధీచౌక్, కబూతర్ కమాన్, నాయుడివాడ, బోయవాడ, రామారావుబాగ్ ప్రజలు సహకరించాలని కోరారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఆధ్యాత్మిక మార్గంతో మానవ జీవన వికాసం

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఖానాపూర్, ఏప్రిల్ 14: ఆధ్యాత్మిక మార్గంతో మానవ జీవన వికాసం జరుగుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు అన్నారు. ఆదివారం సుర్జాపూర్‌లో శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుర్జాపూర్ గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొన్నారు. కార్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, తదితరులున్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

● నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే



నివాళ్లర్పిస్తున్న ఇన్‌చార్జి జాన్సన్ నాయక్



కాల్వలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో గ్రామస్థులు

భైంసా, ఏప్రిల్14: భారతరత్న బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం భైంసా డివిజన్ పరిధిలో ఘనంగాజరిగాయి. ఈ సందర్భాని పురస్కరించుకొని భైంసాబస్టాండ్ ఎదుటగల అంబేద్కర్ విగ్రహానికి ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్, మాజీ ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, నారాయణరావ్ పాటిల్, మార్కెట్ కమిటీ మాజీచైర్మెన్ సిందే ఆనంద్‌రావ్ పాటిల్, వివిధ రాజకీయ పార్టీల, దళిత సంఘాల ప్రతినిధులు, ఉత్సవసమితి శ్రేణులు, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాద్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ పరిధిలోని బుద్దవిహర్, అంబేద్కర్ నగర్, సిద్ధార్థనగర్, శాస్త్రీనగర్, పులేనగర్ కాలనీల్లో పలు కార్యక్రమాలు జరిగాయి.

ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్: అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం మండలకేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్‌లో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు ఎం.సతీష్ అధ్యక్షతన అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి సభలో పలువురు వక్తలు ప్రసంగించారు. దేశం కోసం అంబేద్కర్ చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. అంతకుముందు స్థానిక గాయకుడు బొమ్మెన రాకేష్ అంబేద్కర్‌పై రాసిన పాటను పాడి వినిపించారు. రాకేష్ అంబేద్కర్‌పై పాడిన 'చీకటి నుండి వెలుగును నడిపి' అనే పాట పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మున్సిపల్ వైస్‌చైర్మన్ సంతోష్, మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ కడార్ల గంగనర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి రాజగంగన్న, స్థానిక నాయకులు తదితరులున్నారు.

దిలావర్‌పూర్: మండలంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను మండలంలో గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని అం దళితసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

కుభీర్: మండలకేంద్రం కుభీర్‌తోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లో ఆదివారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివేకానంద డిగ్రీకాలేజీ, పోలీస్‌స్టేషన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, బోయిడి విఠల్, వైస్ఎంపీపీ మోహియొద్దిన్, బషీర్, ఎన్నిల అనీల్, గంగాధర్, ఏశాల దత్తాత్రి, తదితరులున్నారు.

ముథోల్: ముథోల్‌తోపాటు మండలంలోని తరోడా, చించాల, వెంకటాపూర్, ఎడ్‌బిడ్, రాంటెక్, చింతకుంట, విట్టోలి, ఆష్టతదితర గ్రామాల్లో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముథోల్‌లోని నయాబాది వద్ద అంబేడ్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు సీపి మల్లేష్, ఎస్సై సాయికిరణ్‌తోపాటు ఆటో యూనియన్ సంఘాల సభ్యులు, నాయకులు, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలాభివృద్ధి కార్యాలయంతోపాటు పోలీస్‌స్టేషన్, గురుకుల పాఠశాలతోపాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయాసంఘాల నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మామడ: మండలంలోని పలుగ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుగ్రామాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు చేశారు. నల్దుర్తిలో బైక్‌ర్యాలీ నిర్వహించారు.

పెంబి: మండలకేంద్రంలో అంబేద్కర్ జయంతిని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు గోధూరి బద్దయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం. స్వామి, మాజీ సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్ల స్వప్నిల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంతోపాటు నందన్, చాక్‌పల్లి, గొల్లమాడ తదితర గ్రామాలలో అంబేద్కర్ జయంతిని దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు ఘనంగా నిర్వహించారు.

కుంటాల: మండలంలో ఆదివారం అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాలలో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఆయన ఆశయాల సాధనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటాన్ని బ్యాండు మేళాలతో గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



ముథోల్‌లో నివాళులర్పిస్తున్న పోలీసులు



పెంబిలో..



మామడలో



ఎడ్‌బిడ్‌లో వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

● కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెట్టవద్దు

● టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి: కలెక్టర్

ముథోల్, ఏప్రిల్14: ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ముథోల్ మండలంలోని బోరిగాం, ఎడ్‌బిడ్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ఆదివారం పరిశీలించారు. వరి కొనుగోలు కేంద్రాలలో ఉన్న సౌకర్యాల గురించి సంబంధిత అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎడ్‌బిడ్‌లో రైతులతో మాట్లాడారు. వచ్చిన ధాన్యం వెంటవెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయా సెంటర్ల పరిధిలో ఎంత మంది రైతులున్నారు.. ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రానుంది.. అన్ని సౌకర్యాలు కల్పించారా.. అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమశాతాన్ని స్వయంగా పరిశీలించారు. సరైన తేమశాతం వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలుకేంద్రాల్లో తరుగు, తేమశాతం పేరిట ధాన్యానికి ఎలాంటి కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడంతోపాటు ప్యాడీక్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడు గన్నీ బ్యాగులు, తదితరవి అందించాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరపొందాలని సూచించారు. ఆయా సెంటర్ల ఇన్‌చార్జిలు, మిల్లర్లు ధాన్యాన్ని తక్కువ ధరకు కొనవద్దని, ఏ చిన్న పొరపాటు జరిగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని, దళారుల వద్ద అమ్మి మోసపోవద్దన్నారు. నిబంధనల ప్రకారం నిర్వాహకులు కొనుగోలు జరుపాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, డీఆర్డీవో విజయలక్ష్మి, డీసీవో నర్సయ్య, డీఎస్‌వో నందిత, డీఎం శ్రీకళ, డీఏవో అంజి ప్రసాద్, తహసీల్దార్ విఠల్, ఏవో అజ్మీరా భాస్కర్, హుస్సేన్, సీఈవో సాయరెడ్డి, ఏసీఈవో నాగేశ్వర రావు, రైతులు పాల్గొన్నారు.

మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్

● ఎమ్మెల్యే పాయల శంకర్ ● ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా జయంతి వేడుకలు ● నివాళ్లర్పించిన ఆయా సంఘాల నాయకులు, సభ్యులు



ఆదిలాబాద్‌లో నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్, ఎంపీ అభ్యర్థి నగేష్



ఇచ్చోడలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు,ఆలోచనలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే పాయలశంకర్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్, దళిత సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్‌చౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జాతీ కోసం అంబేద్కర్ చేసిన కృషిని స్మరించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయలశంకర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు లేని విధంగా అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుభాష్, రాష్ట్రపాల్, సతీష్, ధరంపాల్, సోమరవి, లాలామున్న, రాజేశ్, వేదవ్యాస్, భీంసేన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించి నినాదాలు చేశారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్‌చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి నివాళులర్పించారు. అలాగే, తెలంగాణ స్టూడెంట్ ఫోరం సొసైటీ ఆధ్వర్యంలో బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని నిర్వహించారు. అలాగే, ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.

మావల: కాంగ్రెస్ కిసాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇచ్చోడ: బలహీన వర్గాల పెన్నిధి అంబేద్కర్ అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కొనియాడారు. ఆదివారం మండలవ్యాప్తంగా వాడవాడన అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్చోడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, మండల నాయకులు, అంబేద్కర్, దళిత సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: భారతరత్నా బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని ప్రపంచ మేదావి అయిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కలుమతాల కతీతంగా అందరు గౌరవించాలని తహసీల్దార్ రాజమోహన్ అన్నారు. బాబాసాహెబ్ 133వ జయంతిని పురస్కరించుకుని తలమడుగులో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న విభిన్న కులాలు మతాలు భాషలను దృష్టిలో ఉంచుకొని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని ఆయనరాసిన రాజ్యాంగాన్ని అందరు గౌరవిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. ఇందులో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు దేవన్న, జిల్లా నాయకులకు కాడేస్వామి, ఎంపీటీసీ చంటి, నేతుల గంగన్న, రాజారెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, రవి, రాజారెడ్డి,దిలీప్, మాణిక్‌రావు, అడెల్లు, సంజీవ్, క్రాంతి రాకేష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని బరంపూర్ కజ్జర్ల



తలమడుగులోని తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న తహసీల్దార్ రాజమోహన్

రుయ్యాడి, సుంకిడి, కుచ్లాపూర్, సాయిలింగి, తదితర గ్రామాల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో నిర్వహించారు.

జైనథ్ రూరల్: మండలంలోని బోరజ్, పెండల్‌వాడ, లక్ష్మీపూర్, మాండగడ, గూడ,జైనథ్ తదితర గ్రామాలతో పాటు మండలంలోని గిమ్మా గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జైనథ్ ఎంపీపీ ఎం.గోవర్ధన్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మండల ఉపాధ్యక్షుడు ఎస్.విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ ఎస్.లింగారెడ్డి, గిమ్మా ఎంపీటీసీ కోల భోజన్నలతో పాటు గిమ్మా గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

సిరికొండ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సిరికొండ, సోంపెల్లి, పొన్న, లచ్చింపూర్, తదితర గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, మాజీ సర్పంచ్‌లు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయ కులు, ఆదివాసీ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

బోథ్: అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే జాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బోథ్, సోనాల గ్రామాలలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రతీఒక్కరి అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. రానున్న రోజుల్లో కాంస్య చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజు యాదవ్‌తో పాటు గ్రామాల దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

బుద్ధుడి మార్గం అనుసరణీయం

: మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

తానూర్, ఏప్రిల్ 14: బుద్ధుడి మార్గం అనుసరనీయమని మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం తానూర్ మండల కేంద్రంలో గౌతమ బుద్ధుడు, అం బేద్కర్ విగ్రహాలను ఆవిష్కరిం చారు. అంబేద్కర్ జయంతిని పురష్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుడు శాంతి మార్గం అనుసరనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు విఠల్, మాధవ్‌రావు పాటేల్, సమత ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన్, తదితరులు ఉన్నారు.

పోచమ్మ ఆలయంలో పూజలు

సారంగాపూర్, ఏప్రిల్ 14: మండలంలోగల అడెల్లి మహాపోచమ్మ ఆల యంలో ఆదివారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు మొక్కులను మొక్కి పూజలు చేశారు. అనంతరం ఆయనను ఆలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు.

చెట్టు పైనుంచి పడి ఒకరి మృతి

పెంబి, ఏప్రిల్ 14: చెట్టు పైనుంచి తేనె తీసే క్రమంలో చెట్టు పైనుంచి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన పెంబి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై శంకర్ వివరాల ప్రకారం.. మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన నలుగురు పెంబి గ్రామ శివారులో రావి చెట్టుపై ఉన్న తేనె తొట్టి నుంచి తేనె తీయడానికి శనివారం రాత్రి వచ్చారు. నేముళ్ల రాజేందర్(33) చెట్టు ఎక్కి తేనె తీసే క్రమంలో జారీ కింద పడి అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారని, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

నర్సాపూర్(జి), ఏప్రిల్ 14: మండలంలోని టెంబూర్నిలో ఆదివారం అనుమతి లేకుండా, ఎటువంటి లైసెన్సు లేకుండా మద్యం విక్రయిస్తున్న పైడిపెల్లి సాయన్నపై సుమోటో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మునిగెల హన్మాండ్లు తెలిపారు. అతని వద్ద నుంచి ఆరు లీటర్ల మద్యం పట్టుకోగా.. దాని విలువ రూ.7029 ఉంటుందని తెలిపారు.

శ్రీరామ నవమికి లడ్డూలు

బోథ్, ఏప్రిల్ 14: శ్రీరామ నవమి కార్యక్రమానికి ప్రసాదంగా తాడువాయిలోని శబరిమాత ఆశ్రమంలో నిర్వహించనున్న కార్యక్రమంలో భక్తులకు ప్రసాదంగా అందించడం కోసం మండలంలోని కౌటా(బి) గ్రామంలో శబరి మాత ఆశ్రమంలో భక్తులు ప్రసాదంగా లడ్డూలను తయారు చేశారు. వీటిని కామారెడ్డి జిల్లాలోని శబరిమల ఆశ్రమంలో విక్రయించనున్నారు. విక్రయించగా వచ్చిన డబ్బులను శబరిమాత ఆశ్రమానికి అందించడం జరుగుతుందని భక్తులు తెలిపారు.




లడ్డూలు తయారు చేస్తున్న మహిళా భక్తులు

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 37.8 కనిష్ఠం 26.4


నిర్మల్
జిల్లా వార్తలు
8
సోమవారం 15 ఏప్రిల్ 2024


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు (ఫైల్)


మైసంపేట్ గ్రామం (ఫైల్)

- ఈనెలాఖరుకు మైసంపేట్, రాంపూర్ గ్రామాలను ఖాళీ చేసేందుకు సన్నాహాలు
- పునరావాస గ్రామాల తరలింపుపై డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీలతో కలెక్టర్ సమావేశం
- ఎనిమిదేళ్లకు నెరవేరనున్న టైగర్ జోన్ గ్రామాల తరలింపు ప్రక్రియ
- రెండు ఆప్షన్ల ద్వారా రెండు కుటుంబాలకు పునరావాసం
- అంతా సవ్యంగా సాగితే ఈనెల చివరివారంలోనే అడవి నుంచి మైదాన ప్రాంతానికి..

అడవి బిడ్డల తరలింపునకు అంతా సిద్ధం!


పునరావాసం కోసం కొత్తమద్దిపడగ సమీపంలో పూర్తైన ఇళ్ల నిర్మాణాలు



ఈనెలాఖరు వరకు తరలింపు ప్రక్రియ పూర్తి అవుతుంది

"ఉడుంపూర్ రేంజ్ పరిధిలోని మైసంపేట్, రాంపూర్ గ్రామాలను మండలంలోని మద్దిపడగ సమీపంలో ఏర్పాటు చేసిన పునరావాస గ్రామానికి తరలించేందుకు అన్నిఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఇటీవల కలెక్టర్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ సమావేశం జరిగింది. ఈ నెలాఖరు వరకు గ్రామాల తరలింపు ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది."

ఖానాపూర్, ఏప్రిల్ 14: పెద్దపులుల సంరక్షణ కోసం టైగర్ జోన్‌గా అవతరించిన కవ్వాల్ అభయారణ్యం నుంచి అడవి బిడ్డలను మైదానప్రాంతాలకు తరలించేందుకు తెరపైకి తెచ్చిన పునరావాస ప్రక్రియ ఎట్టకేలకు చివరి దశకు చేరుకుంది. కవ్వాల్ అభయారణ్యం పరిధిలో గల అడవుల్లోని చిన్నచిన్న గ్రామాలు, గూడెంలను మైదానప్రాంతాలకు తరలించి అడవిలో మనుషుల అలజడిని తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అభయారణ్యం పరిధిలో 18గ్రామాలకు పునరావాసం కల్పించాలని 2012లో ఆలోచన చేసింది. దీంతో తొలతకడెం మండలంలోని ఉడుంపూర్ రేంజ్ పరిధిలో గల మైసంపేట్, రాంపూర్ గ్రామాలను మైదాన ప్రాంతానికి తరలించాలని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసింది. ఇదంతా కార్యరూపం దాల్చేందుకు 2016 వరకు సమయం పట్టింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎనిమిదేళ్ల కాలంలో ఎన్నో సమస్యలను అధిగమించి ఎట్టకేలకు ఈనెల చివరివారంలో మైసంపేట్, రాంపూర్ గ్రామాలను ఖాళీచేయించి వారికి కడెం మండలంలోని కొత్తమద్దిపడగ సమీపంలో నూతనంగా నిర్మాణం చేసిన గ్రామంలో పునరావాసం కల్పించనున్నారు. ఇందుకుగానూ అన్నిచర్యలను చేపట్టాలని ఇటీవల నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధికారులను ఆదేశించినట్లు చెబుతున్నారు. కలెక్టర్ ఆదేశాలతో పునరావాస గ్రామంలో ప్రజల నివాసం కోసం అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు జిల్లా అధికార యంత్రాంగం చెబుతోంది.

• ఎనిమిళ్లకు నెరవేరనున్న పునరావాస ప్రక్రియ

కవ్వాల్ అభయారణ్యం పెద్దపులుల ఆవాసానికి అనుకూలంగా ఉందని ప్రభుత్వం టైగర్ జోన్‌గా ఎంపికచేసింది. అప్పటి నుంచి ఇప్పటి పులిసంరక్షణ కోసం ఎన్నోరకాల పనులను అడవుల్లో చేపట్టింది. ఈ క్రమంలోనే పెద్దపులి స్వేచ్ఛగా సంచరించేందుకు ఇక్కడిప్రాంతాన్ని అనువుగా మార్చాలని అధికారులు సర్వే నిర్వహించారు. 2012లో జరిగిన ఈ సర్వే ప్రకారం కవ్వాల్ అభయారణ్యంలో ఉన్న 18 చిన్నచిన్న గ్రామాలను ఇతర మైదానప్రాంతాలకు తరలించాలని నిర్ణయించారు. అయితే ఆదివాసీలకు ఇతర ప్రాంతాల్లో సరైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ ఊపందుకోవడంతో వారికి పునరావాసం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. ఈ నేపథ్యంలో కడెం మండలం ఉడుంపూర్ రేంజ్ పరిధిలోని గిరి గ్రామాలైన మైసంపేట్, రాంపూర్ గ్రామాలకు మొదటి విడత పునరావాసం కల్పించాలని నిర్ణయించారు. ఈ దిశగా అప్పటి అటవీశాఖ మంత్రి జోగురామన్న, అప్పటి స్థానిక ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్‌తోపాటు పలువురు జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులు ఆగ్రామాల్లో పర్యటించి పునరావాసంపై అవగాహన కల్పించారు. మొదటఅడవిని వీడేందుకు నిరాకరించిన గిరిబిడ్డలు ఎట్టకేలకు వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామనడంతో వెళ్లేందుకు సిద్ధపడ్డారు. ఇదంతా 2016లో జరిగింది. అటవీ శాఖ ఉన్నతాధికారులు, మంత్రి, ఎమ్మెల్యే అంతా వచ్చి చెప్పడంతో పునరావాసంపై అడవి బిడ్డల్లో ఆశలు పెరిగాయి. కానీ తమకు పునరావాసం, మౌలిక వసతులు కల్పించడం లేదని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అడవి బిడ్డలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. పునరావాసంపై ఆదివాసీలను అధికారయంత్రాంగం ఊరిస్తుండడమే తప్ప పూర్తి చేయడం లేదని ఆదివాసీలు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.

• పునరావాసం కోసం రెండు ఆప్షన్లు

కవ్వాల్ టైగర్ జోన్‌లోని అడవి ప్రాంతంలోని మైసంపేట్, రాంపూర్ గ్రామాల ప్రజలు వారి గ్రామాలను వీడి మైదాన ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రభుత్వం వారికి రెండు ఆప్షన్లను కల్పించింది. ఒకటో ఆప్షన్‌లో ఒక్కో ఫ్యామిలీకి యూనిట్‌కు రూ.15లక్షల నగదును ఇస్తేవారు ఇష్టమున్న చోటుకు వెళ్లిపోవచ్చని, రెండో ఆప్షన్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలోనే వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వడం, వ్యవసాయ భూమిని కోల్పోయిన వారికి వ్యవసాయ భూమిని ఇవ్వడంతోపాటు అన్నిమౌలిక సదుపాయాలు కల్పించడం. ఈరెండు ఆప్షన్లను మైసంపేట్, రాంపూర్ గ్రామాల్లోని 142 కుటుంబాల ముందుంచారు. దీంతో 48కుటుంబాలు మొదటిఆప్షన్‌ను ఎంచుకోగా 94 కుటుంబాలు రెండోఆప్షన్ ద్వారా పునరావాసం పొందేందుకు ఒప్పుకున్నారు. ఇందులో భాగంగా కడెం మండలం కొత్తమద్దిపడగ జీపీ పరిధిలో ఇదివరకే 94కుటుంబాల కోసం ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేశారు. ఇందుకుగాను ఐదు హెక్టార్ల స్థలాన్ని కేటాయించారు. పునరావాస గ్రామాల కుటుంబాలకు వ్యవసాయ భూమిని కేటాయించేందుకు నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో మరో 107హెక్టార్లలో స్థలాన్ని సైతం కేటాయించారు. ఈ స్థలంలో ఒక్కో కుటుంబానికి 2.32 ఎకరాల స్థలాన్ని కేటాయించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

• అన్ని సౌకర్యాలు పూర్తి

మైసంపేట్, రాంపూర్ గ్రామాల పునరావాసం కోసం కడెం మండలంలోని కొత్తమద్దిపడగ సమీపంలో ఏర్పాటుచేసిన గ్రామంలో అన్నివసతులను కల్పిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే గృహనిర్మాణాలను పూర్తి చేయడంతోపాటు తాగునీటి సౌకర్యం కోసం వాటర్ ట్యాంక్, చిన్న పిల్లలకు ఆట స్థలం, అంగన్‌వాడీ స్కూల్, కమ్యూనిటీ హాల్‌తో పాటు అన్నిమౌలిక వసతులను కల్పిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇదివరకే 99శాతం పనులు పూర్తయ్యాయని, ఏవైనా పనులు ఉంటే వాటిని యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రజలకు పునరావాసం కల్పించేందుకు కొత్త మద్దిపడగ సమీపంలో చేపట్టిన నిర్మాణాల వద్ద కల్పిస్తున్న మౌలిక సదుపాయాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప్రత్యేక దృష్టి సారించినట్లు చెబుతున్నారు.


• పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటుచేసిన ఆట వస్తువులు (ఫైల్)


పునరావాస గ్రామంలో పూర్తైన సీసీ రోడ్ల నిర్మాణం



పునరావాస గ్రామం వద్ద ఏర్పాటుచేసిన స్వాగత తోరణం


ప్రజలకు అందజేయనున్న వ్యవసాయ భూమిని పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)



• పునరావాస గ్రామంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రం

సంక్షిప్త సమాచారం


రాజీనామాపత్రాలను ఎంపీపీకి అందజేస్తున్న దృశ్యం

బీఆర్ఎస్‌కు షాక్

• పార్టీకి పలువురు నాయకుల మూకుమ్మడి రాజీనామాలు

నిర్మల్ రూరల్, ఏప్రిల్14: నిర్మల్ రూరల్ మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 15మంది మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామ అధ్యక్షులు సుమారు 70 మంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను సంతకాలతో నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డికి అందజేశారు. త్వరలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.

నటరాజ్ ఫీడర్‌కు నేడు మరమ్మతులు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 14: నటరాజ్ 11కేవీ ఫీడర్ మరమ్మతులు సోమవారం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 8నుంచి 12వరకు నటరాజ్ నగర్, చైన్‌గేట్, ఇంద్రానగర్, గొల్లపేట, బోయవాడ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోలీసుల కవాతు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్14: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు భరోసా ఇచ్చేందుకు ఆదివారం పట్టణ పోలీసులు కవాతు నిర్వహించారు. షేక్‌సాబ్‌పేట్, కుర్నపేట్, బాగులవాడ, చింతకుంట వాడ, గుల్జార్ మార్కెట్ ప్రాంతాల్లో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో పట్టణ సీఐ అనిల్, ఎస్సైలు రాజేశ్వర్‌గౌడ్, పీటర్, సుమలత, పారా మిలిటరీ బలగాలు పాల్గొన్నాయి.


ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీఒక్కరు కృషిచేయాలి


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి


నివాళులర్పిస్తున్న చైర్మన్ ఈశ్వర్

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 14: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్ వద్ద గల విగ్రహానికి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆర్డీవో రత్నకళ్యాణి, ఎస్సీకులాల అభివృద్ధి అధికారి రాజేశ్వర్, కమిషనర్ రాజు, తదితర అధికారులు ఉన్నారు.

యువత అంబేద్కర్‌ను అనుసరించాలి: ఎస్పీ

యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ఆమె క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త అని రాజ్యాంగ రచన చేసి చట్టాలు రూపొందించారని, హక్కులు కల్పించారన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ గంగారెడ్డి, ఏవో యోనౌస్ అలీ, ఎస్‌బీఇన్స్‌పెక్టర్ ప్రవీణకుమార్, సీఐలు పాల్గొన్నారు.

నివాళ్లర్పించిన ఎమ్మెల్యే

జిల్లాకేంద్రంలో ఆది వారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ట్యాంక్‌బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసి దేశాన్ని అగ్రస్థానంలో నిలిపారన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం చట్టాలు రూపొందించి హక్కులు కల్పించారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అయ్యన్నగారి భూమయ్య, మేడిసెమ్మె రాజు, సాగర్, ముడుసు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన శ్రీహరిరావు

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి డీసీసీ చీఫ్ శ్రీహరిరావు పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. న్యాయవాదిగా, ఆర్థిక రాజకీయ వేత్తగా, సామాజిక సంస్కర్త, రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచారన్నారు. ఆయన రాజ్యాంగ రచన దేశానికి స్పూర్తిదాయకమై ప్రపంచానికే దిక్సూచిగా మారిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, నాయకులు చిన్ను, సత్యనారాయణ, దళితసంఘాల నాయకులు వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఘన నివాళులు...

సీపీఐ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి విలాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు స్వామి, జాదవ్ శంకర్, సుభాష్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

మాస్‌లైన్ నాయకుల ఘన నివాళులు

సీపీఎంఎల్ మాస్‌లైన్ నాయకులు రాజన్న అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తితో ఐక్యపోరాటాలతో ముందుకు పోవడమే అసలైన నివాళులన్నారు. నాయకులు రామలక్ష్మణ్, డి.రాజేశ్వర్, కిషన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు టీఎన్జీవోల నివాళులు

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి టీఎన్జీవోలు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రభాకర్, రవి కుమార్, శ్రీనివాస్, జబీయుద్దీన్ పాల్గొపాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎస్ఎఫ్ఐ

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యక్షుడు నవీన్, సంతోష్, సాయి, రాము పాల్గొన్నారు.

నివాళులర్పించిన తెరవే కవులు

తెలంగాణ రచయితల వేదిక కవులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ దామెర రాములు, నేరెళ్ల హన్మంతు, కృష్ణంరాజు, అంబటి నారాయణ, జగదీశ్వర్, తదితరులున్నారు.

కొవ్వొత్తులు వెలిగించి నివాళులు

నిర్మల్‌లోని నాయుడివాడ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి పంచశీల నీలి రంగు జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘ అధ్యక్షుడు డి.రాజేశ్వర్, డి.రాములు, నాగభూషణం, డి.నారాయణ, రమేష్, బొడ్డు లక్ష్మణ్, శంకర్ పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయంలో..

నిర్మల్ ఎస్సీ విద్యుత్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి నిర్వహించి నివాళులర్పించారు.


అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న ఎస్పీ జానకి షర్మిల


నివాళ్లర్పిస్తున్న శ్రీహరిరావు


మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఈశ్వర్

మంత్రి సీతక్కను కలిసిన చైర్మన్ ఈశ్వర్

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్14: బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ఆదివారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను కలుసుకున్నారు. నిర్మల్‌లో డీసీసీ అధ్యక్షుడు కే.శ్రీహరిరావు నివాసానికి వచ్చిన మంత్రిని ఈశ్వర్‌తోపాటు పలువురు కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ పట్టణాధ్యక్షుడు నాందేడపు చిన్ను, మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాలగణేష్ చక్రవర్తి, నాయకులున్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ కృషి

• రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్

నిర్మల్‌అర్బన్, ఏప్రిల్14: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం గత 75ఏళ్లుగా ఎస్టీయూ నిరంతరం కృషి చేస్తోందని ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సదానందంగౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో వందమంది సంఘ కార్యకర్తలకు జిల్లాస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన 317 జీవోపై నియమించిన మంత్రుల సబ్ కమిటీ నివేదికను ఎన్నికలకోడ్ ముగిసిన వెంటనే ప్రభుత్వానికి సమర్పించి, సమస్యను పరిష్కరించాలని కోరారు. నాలుగు పెండింగ్ డీఏలు మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇస్తూ, ప్రభుత్వం అవసరమైన వివరణ ఉత్తర్వులు జారీచేయాలని కోరారు. మధ్యంతరంగా నిలిచిపోయిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. శిక్షణ శిబిరంలో ఆయన కార్యకర్తలకు ఉండవలసిన నాయకత్వ లక్షణాలు వివరిస్తూ, దిశానిర్దేశం చేశారు. విషయ నిపుణులుగా వచ్చిన రాష్ట్ర నాయకులు ఏవీ సుధాకర్, పి.గణేష్, జుట్టు గజేందర్, బి.లక్ష్మీనారాయణలు ఫండమెంటల్ రూల్స్, లీవ్ రూల్స్, సీసీఏ రూల్స్, 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ తదితర అంశాలపై కార్యకర్తలకు శిక్షణఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. భూమన్న యాదవ్, జే. లక్ష్మణ్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు నాగభూషణ్, గోవింద్‌నాయక్, సిరాజుద్దీన్, ఎం.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సదానందం గౌడ్